# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 13 పేజీలు - 6 శనివారం 07 డిసెంబర్ 2024


## రాష్ట్రంలో నియంతృత్వ పాలన : హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 6:** రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ధ్వజమెత్తారు. మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని చెప్పారు. అదుపులోకి తీసుకున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 6:** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్

వివరాలు 2లో

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం
# పోరాడిన మహనీయుడు

- అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ : మాజీ సీఎం కేసీఆర్


2లో

## రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని
# మరిచి మాట్లడుతున్నారు

- చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం


2లో


2లో

# సచివాలయంలో 9న విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

## 51 గ్రామాల విలీనానికి
# లైన్ క్లియర్

- ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్
- పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్
- పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 6:** ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ,

వివరాలు 2లో

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా
# కాంగ్రెస్ పాలన

- ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


2లో

# చలిలో వాకింగ్... బెల్స్ పాల్సీ ముప్పు


2లో

# గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం




**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 6:** గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది.

# మార్నేనీ రవీందర్ రావుని కలిసిన కేఆర్ దిలీప్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్6:** హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన కేఆర్ దిలీప్ హన్మకొండ తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావుని కలవడం జరిగింది.ఈ సందర్భంగా దిలీప్‌ని చైర్మన్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి బొమ్మినేని రాకేష్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ అద్యక్షులు ఆవుల పవన్ కల్యాణ్, ఐనవోలు,వర్ధన్నపేట మండలాల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కత్తి సుధీర్, పత్రి బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంతూలాల్ పోడ్ గ్రామంలో ఘనంగా నగర సంకీర్తన మహా పాడిపూజా




**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్6:** బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామం లో జరిగిన మహా పడిపూజ గుగులోత్,శివ(కన్నె స్వామి) ఈ కార్యక్రమంలోని సాయి గురు స్వామి ఆధ్వర్యంలో నగర సంకీర్తన మహా పడిపూజ గ్రామంలో ఘనంగా జరిగింది.గ్రామం ఉన్న పిల్లలు పెద్దలు ప్రతి కుటుంబం ఆయుష్ ఆరోగ్యంతో సిరిసంపదలతో తులతూగాలని స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటు ఈ కార్యక్రమంలోని శివ,హరి, చంటి,రవి,షేవియ, నరేష్,సురేష్, కళ్యాణ్,బాలు,శ్రీధర్, రవి,రమేష్,గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

- ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 6:** డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.ဂ

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

- అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేడ్కర్ : మాజీ సీఎం కేసీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 6:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు.

# చలిలో వాకింగ్...బెల్స్ పాల్సీ ముప్పు

- తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య నిపుణులు
- డాక్టర్ ఎ.విజయ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ), డిసెంబర్6:** శీతాకాలంలో మంచు కురుస్తుండగా నునువెచ్చని సూర్యకిరణాలు తాకుతున్న సమయంలో వాకింగ్ చేస్తూ ఉంటే ఆ మధురానుభూతి వర్ణించలేం ఇలా చలికాలంలో వాకింగ్ యువతకు పర్వాలేదు కానీ మృద్దులకు మాత్రం ఇబ్బందే అంటున్నారు డాక్టర్ ఎ.విజయ్ కుమార్ (ఎంబీబీఎస్,ఎంఎస్(జెన్) సివిల్ సర్జన్ స్పెషలిస్ట్).ఎందుకంటే బెల్స్ పాల్సి బారిన పడే అవకాశం ఉంటుందని అంటున్నారు.ఎటా ఈకాలంలో ఉస్మానియా గాంధీల్లో ఈ కేసులు నమోదు అవుతుంటాయనీ ఫీవర్ ఆసుపత్రికి మూతి వంకర వంటి లక్షణాలతో రోగులు వస్తుంటే ఉస్మానియా గాంధీకి పంపిస్తుంటారు.**ఏంటి బెల్స్ పాల్సి లేదా ఫేషియల్ నర్వ్ పాల్సి:** చలి గాలులు చెవుల నుంచి లోపలకు పోవడం వల్ల నాడులపై ఆ ప్రభావం పడి ముఖం ఒక పక్కకి లాగినట్లు ఏర్పడుతుంది.ముఖ్యంగా మూతి వంకర పోతుంది.దీన్నే బెల్స్ పాల్సీ అంటారు.ముఖం చర్మం కి సెన్సేషన్ నీ ఇచ్చే నర్వ్ పరలసిస్ కావడం వాళ్లవస్తుంది. ఇందులో రెండు రకాలుకుడి వైపు,వేడమవైపు. వేడమవైపు మౌత్ దేవియేషన్ తో పాటు కుడి వైపుకానురెప్ప ముత్తపడకుంటే కన్ను డ్రై ఐపోవడం జరుగును. అదేవిధంగా కుడి వైపు మౌత్ మరియు ఎదురు ఎడమ వైపుకన్ను లిడ్ ముసుకోదు.**ఎవరికి వస్తుంది?: 60 ఏళ్ల దాటిన వారికి ఈ ప్రమాదం ఎక్కువ ఎందుకు వస్తుంది?:** మెదడులో కణతులు కవదబిళలు ఇన్ఫెక్షన్ల కారణంగా కూడా ఈ సమస్య రావచ్చు చలికాలంలో వచ్చే ఈ కేసుల్లో ఎక్కువ శాతం చల్లని వాతావరణం కారణంగానే పెరుగుతుంటాయని వైద్యులు చెబుతున్నారు.వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలి లేదంటే శాశ్వతంగా ఈ సమస్య వేధిస్తుందన్నారు ఉదయం 5 గంటల నుండి 7 గంటల మధ్య వాకింగ్ లాంటివి చేయకపోవడమే ఉత్తమం ఎండ వచ్చాక లేదంటే ముక్కు చెవులు మూసుకునేలా మంకీ టోఫీ ధరించాలి లేదంటే 8 గంటల తర్వాత వాకింగ్ కి వైద్యులు వెళ్ళమన్నారు. **చికిత్స:** 1. స్టెరాయిడ్స్,2. అంటివైరల్, 3. ఫిజియోథెరపీ, 4. చల్లటి వాతావరణం కి దూరంగా ఉండటం. డాక్టర్ ఎ విజయ్ కుమార్ ఎంబీబీఎస్, ఎంఎస్(జెన్) సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ ఆర్ఎంఓ, ఏరియా ఆసుపత్రి, వర్ధన్నపేట, శాంతి మల్టి స్పెషాలిటీ మరియు ఫిజియోథెరపీ హాస్పిటల్,తొర్రూరు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్6:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ జడ్పీ చైర్పర్సన్ వర్ధన్నపేట నియోజకవర్గ కోర్డినేటర్ లకావత్ ధన్వంతి లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..భారత రాజ్యాంగ ప్రదాత,న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు,సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు,భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వం పరిపాలన దక్షతను చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాధ్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.ဂ

# సచివాలయంలో 9న విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 6:** తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తా మన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 6:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హెూదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడు అంబేద్కర్

- స్వేచ్ఛ సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు
- సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలనకై పరితపించిన నాయకుడు
- అవమానాలు, అసమానతలు లేని సమాజం కోసం కలలు కన్న స్వాప్నికుడు అంబేద్కర్
- అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకపోవడమే ఆయనకు నిజమైన నివాళి
- సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి







**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్6:** బయ్యారం మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ నగర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు అర్పించారు.అనంతరం బయ్యారం గంధం పల్లి మెయిన్ రోడ్డులోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సంధ్భంగా బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ..బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడని ఆయన చేసిన ఎనలేని కృషి వలన నేడు సమాజంలో అంటరానితనం అసమానతలు లేకుండా అన్నీ వర్గాల ప్రజలు కలిసి జీవిస్తున్నారంటే దానికి ముఖ్య కారణం అంబేద్కర్ చేసిన పోరాట పాలితమేనని ఆయన కొనియాడారు. దేశంలో కొన్ని వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం లేక అనేక ఇబ్బందులు పడుతుంటే వారి పక్షాన గోంతేత్తి ఎన్నో సామాజిక ఉద్యమాల్ని చేపట్టి సమాజంలో ప్రజలందరూ సమానమేనని సమజ రూపు రేఖలను మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని వారన్నారు. సమాజంలో మనుషులకు మధ్య అవమానాలు అసమాతలు లేకుండా స్త్రీ పురుష బేధాలు లేకుండా మనుషులందరూ ఒక్కటేనని ఒకటిగా జీవించాలని కలలు కన్న స్వప్నికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి అంబేద్కర్ మనం ఇచ్చే నిజమైన నివాళి ఏంటంటే ఆయన కలలు కన్నా ఆశయాలను ముందుకు తీసుకపోవడమే మనమిచ్చే ఘనమైన నివాళులని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నాగమ్మ నర్సయ్య,మాజీ వార్డ్ మెంబెర్ జినక రేణుక లక్ష్మణ్,ఐ ఐ ఎన్ టి యు సి కార్యదర్శి బరిగల ఉపేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ, పోతురాజు కృష్ణ, గంట శ్రీనివాస్ మాదిగ, సోమవరపు రవి మాదిగ, మందుల గణేష్ మాదిగ,పుల్లూరి బాలరాజు మాదిగ, పుల్లూరి సుధాకర్ మాదిగ, తుడుం రాజేష్ మాదిగ, నవీన్ మాదిగ పోతురాజు రాజశేఖర్ మాదిగ,పోతురాజు అలెగ్జాండర్,కందిపాటి నాగరాజు, మబ్బు ప్రశాంత్, నెమలి రఘు,కందిపాటి సురేష్ మాదిగ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంద నాగరాజు, నాయకులు ఏనుగుల రాకేష్, వీరబోయిన సంపత్, చెరుకుపల్లి రవి, తమ్మిశెట్టి వెంకటపతి, పగడాల శ్రీను,నందిపాటి సురేష్, శ్రీధర్,పడిదెల వీరాస్వామి,నాగరాజు,చెరుకుపల్లి గోపి, బిసి సంఘం నాయకులు కొత్త వీనయ్ బాబు,భవాని, జినక ఇద్దమ్మ,తిరుపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

(మొదటి పేజీ తరువాయి)

మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివాని సింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సి పాలిటీ లో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి.విలీన ప్రక్రియతో రెండు, మూడు నెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మహిళల ఆర్థికబలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం


● మహిళా సాధికారికతకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది ● తొర్రూర్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీ ప్రారంభం ● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 06:** మహిళల ఆర్థికబలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని శుక్రవారం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు ముఖ్య అతిథిగా పాల్గొని యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.మహిళలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్లో దోహదపడతాయని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు, అమ్మ చేతి వంట నాణ్యతను అందించాల ని నిర్వాహకులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభు త్వం 150 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు, ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్న తికి పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు జీరో శాతం వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళ అభ్యున్నతికి తొలి ప్రాధాన్యత నిస్తూ మహాలక్ష్మి,గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారికతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది, రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఏపీఎం చిలుక సంజీవ రావు మాట్లాడుతు జీవనజ్యోతి మహిళా పొదుపు సంఘం లోని అరుణ జ్యోతి గ్రామ సంఘంవారు కాంటీన్ నిర్వహణకు ముందుకు వచ్చినందున వారికి కేటాయించి 4లక్షల రుణాన్ని మంజూరు చేస్తూ 48నెలలు ఆ గ్రూప్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. వినియోగదారులకు, స్వయంగా వండిన పదార్థాలు అందుబాటులో ఉంచాలని, అరుణ జ్యోతి నిర్వాహకులు నాణ్యమైన ఆహారాన్ని హైజనిక్ తినుబండారాలు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు, అధికారులు, పద్మావతి, ఉషారాణి, రేణుక, వెంకటయ్య, ఉమారాణి అరుణ జ్యోతి గ్రామ సంఘం భాద్యులు సంధ్య, పద్మ, హైమ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీవైజేఎఫ్

● అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి సైదులు),డిసెంబర్ 6:**కవుటూరు వెంకటరమణ, పద్మజ దంపతుల కూతురు లాస్య కు వెంకట్ సుషేన్ తో వివాహం గురువారం హైదరబాదులోని జలవిహార్ లో ఘనంగా జరిగింది.ఈ వివాహానికి తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వరుడు తల్లిదండ్రులు జూపూడి లీల,వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.అలానే వారి బందు మిత్రులు కుటుంబ సభ్యులుఅధిక సంఖ్యలో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.

## ఆర్డీవోనీ కలిసి తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),డిసెంబర్ 6:**తొర్రూర్ డివిజన్ లో నూతనంగా ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో జి గణేష్ ను గురువారం కార్యాలయంలో తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంద్భంగా సాంబ మాట్లాడుతూ... సమాజానికి మూల స్తంభం జర్నలిజం అని అన్నారు.ఆ వృత్తిలో పనిచేసే విలేఖరులకు సంక్షేమ అభివృద్ధి పథకాలుప్రభుత్వం నుంచి అందేలా కృషి తీసుకోవాలని అర్డివోనికోరారు. ఆర్డీవో అనుకూలంగా స్పందించారు.

## అప్పుడే జన్మించిన పాపకు దంతం

- తొలగించిన దంత వైద్యుడు తొర్రూర్ డాక్టర్ బి కిరణ్ నాయక్



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 06:** దంతంతో పాప జన్మించిన సంఘటన తొర్రూర్ మండలం చింతలపల్లి గ్రామంలో వెలుగులోకి వచ్చింది.వివరాలికెళ్తే సుధాగాని సంతోష్ శ్రీ అన్విత దంపతులకు దంతంతో కుమార్తె జన్మించింది. తల్లిదండ్రులు ఈ విషయాన్ని 15 రోజులు తర్వాత గమనించి శుక్రవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణ దంత వైద్యశాలలో తీసుకొని వచ్చారు. దంత వైద్యుడు డాక్టర్ బి కిరణ్ నాయక్ పాపకున్న దంతాన్ని తొలగించాడు.ఈ సందర్భంగా తొర్రూరు దంత వైద్యుడు డాక్టర్ బి కిరణ్ నాయక్ మాట్లాడుతూ..పదివేల మంది చిన్నపిల్లల్లో ఒక్కరు దంతంతో జన్మించే అవకాశం ఉందని తెలిపారు భవిష్యత్తులో దంతం ఊడిపోయి పాప మింగే ప్రమాదం ఉండటం వల్ల దానిని తొలగించినట్లు చెప్పారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

● అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది


● మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం: ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 06:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరాస్మరణీయం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూర్లోని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆమహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.సామాజిక అసమానతలు రూపుమాపేందుకు తన జీవితాంతం పోరాడారని తెలిపారు.దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని. అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్ పోరాటం లక్షల మందిలో స్ఫూర్తి నింపిందని అన్నారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు.ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ కులసంఘ నాయకులు, పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

● ఎన్ బిబిజెర్పీస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),డిసెంబర్6:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని నేషనల్(బేడ)బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు అన్నారు.శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం పస్తం సైదులు మాట్లాడుతూ....యువత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నీ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షులు కిన్నెర చిన్న గురవయ్య, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు, తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి శివగోపాల్, జనగాం జిల్లా ఇంచార్జ్ నర్కుటి రాము,మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్కుటి రామరాజు, మహబూబాద్ జిల్లా సెక్రెటరీ సిరిగిరి లక్ష్మణ్, మహబూబాద్ జిల్లా సహ కార్యదర్శి భూతం సైదులు, పూణే జిల్లా యూత్ అధ్యక్షుడు టేకు సమ్మయ్య, కళ్యాణి ఉప్పయ్య,పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ మున్సిపాలిటీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

● పట్టణ ప్రాంతాల అభివృద్ధియే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు ● నూతన వాహనాలను ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 06:** తొర్రూర్ మున్సిపాలిటీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా అని పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొనుగోలు చేసిన ఇరవై మూడు లక్షల యాభై వెయ్యిలా నిధులతో రెండు ట్రాక్టర్లు,మరియు పద్నాలుగు లక్షల నలభై నాలుగు వెయ్యిలతో కొనుగోలు చేసిన డోజర్,నూతన వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈసందర్భంగా హనుమాండ్ల ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు. పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, గజానంద్, తునం రోజా, బిజ్జలా మాధవి, కోఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, అధికారులు, నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

● కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 06:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా వేర్పుల మహేష్ మాట్లాడుతూ.. బి ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిమన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనగారిన ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు ఆయన మనకు అందించిన రాజ్యాంగం ద్వారా మన హక్కులను కాపాడుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ఉపేందర్, నాగరాజు కృష్ణ,బాలాజీ రాజు, ప్రశాంత్, వెంకటేష్ యాకూబ్ మధు అనిల్ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకం : పోలీస్ కమిషనర్

**● పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం**




**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 6:** పోలీసు శాఖలో హెూంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కొనియాడారు. 62 వ. హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని సిటీ పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన పోలీస్ కమిషనర్ ముందుగా సాయుధ హెూంగార్డు ప్లాటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలించారు. పరేడ్ కమాండర్ గా వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. ఇటీవల భారీ వరదల సమయంలో తమ ఇల్లు సైతం వరద తాకిడికి గురై కుటుంబం ఇబ్బందులలో వున్నప్పటికి అంకిత భావంతో సమాజ సేవలో నిమగ్నమయ్యారని అన్నారు. సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ.... హెూంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతాయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర , కేరళ, మధ్యప్రదేశ్ , చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హెూంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం హెూంగార్డుల స్పోర్ట్స్‌మీట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ ,అడిషనల్ డీసీపీ లా , ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి , ఏసీపీ సాంబరాజు,ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్ , నర్సయ్య , హెూంగార్డు ఆర్ ఐ సురేష్, శ్రీశైలం, అప్పలనాయుడు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై మండల విద్యాశాఖాధికారికి టిపిటిఎఫ్ మండల శాఖ మెమోరండం




**తొలి అక్షరం/నర్సింహులపేట డిసెంబర్ 6:** డీఎస్సీ 2024 నియామకమైన ఉపాధ్యాయులకు త్వరితగతిన వేతనాలు చేయించగలరని డి డి ఓ రామ్మోహన్ రావు మెమోరండం ఇవ్వడం జరిగింది అలాగే పెండింగ్లో ఉన్నటువంటి డి ఏ లు, పిఆర్సి ఏరియాస్ , సరెండర్ బిల్లులు చెల్లింపుల్లో ఉన్న జాప్యాన్ని నివారించగలరని అలాగే ఉపాధ్యాయ ఇతర సమస్యలను పరిష్కరించగలరని టిపిటిఎఫ్ మండల శాఖ పక్షాన మెమొరండం ఇవ్వనైనది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ వేణుగోపాల్ నరసింహుల పేట టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస తో పాటు తదితరులు పాల్గొన్నారు టిపిటిఎఫ్ మండల శాఖడీఎస్సీ 2024 నియామకమైన ఉపాధ్యాయులకు త్వరితగతిన వేతనాలు చేయించగలరని డి డి ఓ రామ్మోహన్ రావు మెమోరండం ఇవ్వడం జరిగింది అలాగే పెండింగ్లో ఉన్నటువంటి డి ఏ లు, పిఆర్సి ఏరియాస్ , సరెండర్ బిల్లులు చెల్లింపుల్లో ఉన్న జాప్యాన్ని నివారించగలరని అలాగే ఉపాధ్యాయ ఇతర సమస్యలను పరిష్కరించగలరని టిపిటిఎఫ్ మండల శాఖ పక్షాన మెమొరండం ఇవ్వనైనది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ వేణుగోపాల్ నరసింహుల పేట టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస తో పాటు తదితరులు పాల్గొన్నారు

# నూతన మన గ్రోమోర్ ప్రారంభం..

**● రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ముందంజ**

**● కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహులపేట డిసెంబర్ 6:** రైతులకు మెరుగైన సేవలు అందించడంలో రాష్ట్రంలోని మన గ్రోమోర్ ముందంజలో ఉంటుందని కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన “మన గ్రోమోర్” సెంటర్ ను కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ప్రారంభించారు. మండల కేంద్రంలో నూతన గ్రోమోర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని.. ఈ సంస్థ ఏర్పాటు చేసిన సిబ్బందికి ఏఓ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు మన గ్రోమోర్ సేవలను మండలంలోని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. రైతులకు అందుబాటులో సరసమైన ధరలకు ఎరువులు, పురుగు మందులు ఈ సెంటర్ ద్వారా లభ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందిచాలన్న సంకల్పంతోనే నర్సింహులపేట మండలంలో నెలకొల్పేమన్నారు. రైతు సంక్షేమం కోసమే మన గ్రోమోర్ పనిచేస్తుండటంతో సత్ఫలితాలు ఇస్తున్నాయని రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ఏరియా మేనేజర్ శివ కోటిరెడ్డి, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ ఏవి రాజేష్, హెచ్ఆర్ ప్రదీప్, కంపెనీ శాస్త్రవేత్త వంశీ, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ మహేష్, రిటైల్ కంట్రోలర్ వీరమల్లు, స్టోర్ మేనేజర్ అశోక్, మన గ్రోమోర్ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు మంద సురేందర్ రెడ్డి, అచ్చు నాయక్, అల్వాల నవీన్, సుంకరి కృష్ణ, కసిరెడ్డి లింగారెడ్డి, కొండ్రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నూతన యువజన సంఘం ఎన్నిక

**● మండల ఉపాధ్యక్షులుగా సురేష్ ● ఘనసన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు ● నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటా**



**తొలి అక్షరం/మరిపెడ, డిసెంబర్ 6:** మహబూబాద్ జిల్లా లో ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆన్లైన్ ఓటింగ్ పద్దతిలో జరిగిన ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించి మండల కాంగ్రెస్డ్ పార్టీ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన మరిపెడ మున్సిపాలిటీ కి చెందిన యువ నాయకుడు జాటోత్ సురేష్ నాయక్ ను మరిపెడ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేసి సంతోషం వ్యక్తం చేసారు అలాగే ఈ కార్యక్రమంలో మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అప్సర్, మరిపెడ టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అజిత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారంపొడి ఉపేందర్, షాష, అమృనాయక్, సైదులు,లెజెండ్ పరశురాములు, బానోతు చీన్నా,ఉంగరాల రవి, చంద్రయ్య, ఇద్దయ్య,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వడ్డెర కులస్తులను బీసీ ఏ నుండి ఎస్టీలుగా మార్చాలి

**● రాష్ట్రంలో మొత్తం 30 లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారు ● రక్తం చింది రాళ్లు కొట్టే జాతి వడ్డెర జాతి ● అన్ని రంగాలలో చాలా వెనుకబడి ఉన్న జాతి వడ్డెర జాతి ● బ్రిటిష్ కాలంలో బ్రిటిషర్లను ఎదిరించినందుకు వడ్డెర కులాన్ని క్రిమినల్ ట్రైబ్స్‌గా ముద్ర వేశారు ● దేశంలోని 14 రాష్ట్రాల్లో వడ్డెర కులస్తులు ఎస్సీ ఎస్టీలుగా పరిగణింప పడుతున్నారు ● ఎస్టీలుగా మారితే సామాజిక న్యాయం, ఆర్థిక ఎదుగుదల, విద్యా వృద్ధి జరుగుతుందని డిమాండ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్06:** తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు గారి పిలుపు మేరకు వడ్డెర ఎస్టి సాధనకై ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా ఈ రొజు షాద్ నగర్ నియోజవర్గం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ అణగారిన తెలంగాణ వడ్డెర నవ్య తెగ గత 44 సంవత్సరాలుగా ఎస్టి డిమాండ్ కోసం పోరాడుతున్నాము. జిల్లా ఉపాధ్యక్షుడు డెరంగుల కృష్ణయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీ లో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గౌరవ శ్రీ రాహుల్ గాంధీ గారు వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు ఇస్తానని మేనిఫెస్టోలో పొందుపరిచారు. గతంలో జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టీలుగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు డెరంగుల కృష్ణయ్య, జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దండుగుల ఆంజనేయులు, పరుఖ్ నగర్ అధ్యక్షుడు అలకుంట హన్మంతు, కంసాంన్ పల్లి అధ్యక్షుడు డెరంగుల యాదయ్య, సంపంగి అంజనేయలు, యస్ యాదయ్య, వల్లెపు రమేష్, పల్లపు రాజు, పి శ్రీనివాస్, రాములు అశోక్ ఏ రాజు యస్ కృష్ణ, సంపంగి రామకృష్ణ, డి రమేష్ పి రవింద్రర్‌నర్సింహ్మ రమేష్ కృష్ణ జంగయ్య పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన డిప్యూటీ తశలర్ సంజీవ

**● అంబేద్కర్ జిల్లా నాయకులు ఎర్ర వెంకట్రాం నర్సయ్య**




**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 6:** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతికార్యక్రమాలను అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకట్రాంనర్సయ్య ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ తహశీల్దార్ గద్దల సంజీవ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి ఒక విజ్ఞాన గని అని ప్రపంచ మేధావులలో ప్రథమ వ్యక్తి అని ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో భారత దేశం అతిపెద్ద గొప్ప ప్రజాస్వామ్య దేశమని మన దేశానికి అంతటి పేరు ప్రతిష్టలు రావటానికి గల కారణమైన దృ డమైన రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ కర్త,అతనొక ఆర్థిక వేత్త న్యాయ కోవిదుడు విద్యావేత్త బహుభాషా కోవిదుడు దేశంలోని అన్ని సామాజిక వర్గాలకు సమానత్వం,స్వేచ్ఛ వాయువులు అందించిన గొప్ప తత్వవేత్త అని అతను అందించిన రాజ్యాంగం వల్లనే భారతదేశానికి ఇంతటి కీర్తి ప్రతిష్టలు వచ్చాయని గుర్తు చేశారు,విశిష్టతిధిగా ధర్మ సమాజ్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య మహారాజ్, మాట్లాడుతూ నేటి సమాజంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజకీయాలలో విద్యా ఉద్యోగ రంగాలలో అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల ఫలితాల వల్లనే నిమ్నజాతుల వారు రాజకీయ పదవులు విద్య ఉద్యోగాలు పొందుతున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు నాయకులుగుండాల బిక్షం, బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మందుల ఎల్లయ్య, ప్రజాశాంతి పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఎర్ర దిలీప్ కుమార్,మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్అంజయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి కే వెంకటేశ్వర్లు కారోబార్ బేతమల్ల రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు విశ్వబ్రాహ్మణ మండల నాయకులు కొమ్ములవంచ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బొల్లోజు బ్రహ్మచారి, రెవిన్యూ సిబ్బంది రాంబాబు, బాలరాజు, ఆదర్శ పాఠశాల / కళాశాల విద్యార్థిని విద్యార్థులు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎండి కాజా మియా తో పాటు తదితరులు పాల్గొన్నారు

## గ్రామస్థాయి మండల స్థాయి క్రీడా పోటీల సమావేశం

**● తొర్రూర్ ఎంపీడీవో నర్సింగరావు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 06:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని శుక్రవారం సీఎం సియుపి 2024 నిర్వహణలో భాగంగా గ్రామస్థాయి మరియు మండల స్థాయి క్రీడా పోటీల గురించి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నర్సింగరావు ,ఎంఈఓ ఎస్ఐ మరియు పీఈటీలతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా తొర్రూర్ ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో 7వ మరియు 8వ తారీఖులలో అదేవిధంగా మండల స్థాయిలో 10వ తారీకు నుండి 12వ తారీకు వరకు ఏ విధంగా నిర్వహించాలో ఈ సమావేశంలో చర్చించారు, మరియు ఈ సీఎం కప్పు క్రీడల్లో పాల్గొనేవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో మండలంలోని యువతీ యువకులకు తెలిపినారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు తిక్క సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరుముళ్ళ ఎల్ల స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బుల్లి బాబు, డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది రవి, బిజెపి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు మంద మహేష్, వికలాంగుల మండల అధ్యక్షులు సున్నాల వెంకటేష్, డీలర్ శ్రీనివాస్, చిలువేరు దయాకర్, సుమన్ శివ, నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించిన మాలమహానాడు నాయకులు



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 06:** భారత రాజ్యాంగ రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డా.ఎబి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దంతాలపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య,మాల మహానాడు రాష్ట్ర నాయకులు గొడిశాల సంజీవరావు, మాల మహానాడు జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనపర్తి వీరన్న పాల్గొన్నారు.

## బిర్యానీ సెంటర్ ప్రారంభించిన ఎస్సై రాజు

**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 06:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో బిర్యానీ సెంటర్ ని ప్రారంభించిన స్థానిక ఎస్సై పీ రాజు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల్ పార్టీ అధ్యక్షులు గుగులోతు బట్టు నాయక్,మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్నా, శ్రీనివాస్ రెడ్డి,కొమురల్లి, పొట్య, సామాజిక విద్యా వేత్త సెను రాజేష్, హెూటల్ నిర్వాహకు రమేష్, మాస్టర్, తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తా...

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వాదం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా
- బ్యాలెట్ పోరులో భారీ మెజార్టీతో వెంకటేష్ ముదిరాజ్ విజయం



**తొలి అక్షరం/గణపురం:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్తా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సలహాలు సూచనలతో యువతను చైతన్యం చేసి మండల పరిధిలోని అన్ని గ్రామాల కమిటీలను ఎంపిక చేస్తాం. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా గణపురం మండల అధ్యక్షునిగా పోటీ చేయగా ఆ ఫలితాలను బుధవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లతో మండల కేంద్రానికి చెందిన పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్ గెలుపొందడం జరిగింది. శుక్రవారం మండల కేంద్రానికి పలు అభివృద్ధి పనులకు విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన ల కార్యక్రమాలలో పాల్గొని అనంతరం వెంకటేష్ ముదిరాజ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... హోరాహోరీ పోటీలో తనకు యువతి,యువకులు, విద్యార్థిని,విద్యార్థులు అండగా నిలిచి గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు. ఈ విజయం గణపురం మండల యువతి, యువకుల విజయమేనని నిత్యం వారి సేవలో నిమగ్నం అవుతానని వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. గెలుపుకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం ఆదేశానుసారం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

# లక్ష్యం ఉన్నతంగా ఉండాలి

- కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- గురువును మించిన దైవం లేరు.
- సిహెచ్ శ్రీనివాస్ టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు



**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 6:** ప్రతి విద్యార్థి లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, దానిని చేరుకోవడానికి అంకితభావంతో కృషి చేయాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. కురవి మండలకేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో శుక్రవారం జరిగిన స్వయంపాలన దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ..కార్యక్రమంలో బాగంగా 46 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులందరూ వారికి ఇచ్చిన ఉపాధ్యాయ పోస్టు చాలా చక్కగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గురువును మించిన దైవం లేరని, మనం ఏ..రంగంలో విజయం సాధించినా.. ప్రతి రంగంలోను మనను ముందుకు నడిపే శక్తి గురువు మాత్రమే అన్నారు. కాలం అత్యంత విలువైనదని, ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదవతరగతి పరీక్ష పలితాల్లో మంచి గ్రేడింగ్ సాదించిన విద్యార్థులకు తన సోదరుడు స్వర్గీయ భాస్కర్ పేరిట మంచి బహుమతులు అందజేస్తానని శ్రీనివాస్ ప్రకటించారు. స్వయంపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా బి రోజా, కరస్పాండెంట్ దడిగల మణికంఠ, డీఈవోగా అంజి, ఎంఈఓగా బి మౌనిక వ్యవహరించారు. ఈ..కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అల్వాల కార్తీక్, కరస్పాండెంట్ అల్వాల ఉమా, ఉపాద్యాయులు వెంకన్న, జ్యోతి, నవ్య, లక్ష్మి, స్వప్న, రేణుక, మనిషా, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల దాతృత్వం ..!!

**- పాఠశాలకు 30 వేలు విలువగల ఎలక్ట్రిషియన్ సామాను వితరణ ..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 6:** మనసు ఉంటే మార్గం ఉంటుందంటారు పెద్దలు,చిన్న తనలో చదువుకున్న పాఠశాలకు తమకు తోచిన సహాయం చేసి రుణం తీర్చుకోవాలని తపనతో 1996 లో ఏడవ తరగతి చదివిన విద్యార్థులు చెయ్యి చెయ్యి కలిపి తమ వంతు బాధ్యత పాఠశాలకు 30 వేలు విలువగల ఎలక్ట్రికల్,వస్తువులు, ఫ్యాన్స్,ట్యూబ్ లైట్స్,తదితర వస్తువులను పాఠశాలకు అప్పగించి పూర్వ విద్యార్థులు దాతృత్వం చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్ళితే, నెల్లికుదురు మండలం శ్రీరామగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో 1996 సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని తమ వంతు బాధ్యతగా కొంత ఆర్థిక సహాయంతో ఫ్యాన్లు లైట్లు తదితర వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మరతి సాయిలు సమక్షంలో పూర్వ విద్యార్థులు అంద జేశారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు బొమ్మర తి సాయిలు మాట్లాడుతూ, చిన్న తనంలో చదువుకున్న పాఠశాలను మరచి పోకుండా సహాయం అందజేయంఅభినందనీయమన్నారు.పాఠశాలకు మౌలిక వసతుల కల్పనలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. పూర్వ విద్యార్థులను అభినందించిన వారిలో ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు భాగ్యమ్మ,విలియమ్స్,యాదగిరి,కవిత, నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాధురి, సుధాకర్ లు పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు నాగన్న, రామ్ రెడ్డి నరేష్, భాస్కర్, అశోక్, రవి మోహనచారి, సాయిలు, శ్రీను మురళి, యాకాంబ్రం, రమేష్ వీరేందర్,అమృమియా,నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




# షాద్ నగర్ పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- దేశానికి దశాదిశా చూపించిన గొప్ప నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- భూమి ఆకాశం ఉన్నన్ని రోజులు అంబేద్కర్ పేరు ఉంటుంది
- పటిష్టమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందిస్తే దానికి కొందరు నాయకులు తూట్లు పొడుస్తున్నారు
- రాబోయే కాలంలో బడుగు బలహీన వర్గాలదే రాజ్యం
- చిన్న కుటుంబంలో పుట్టిన నేను అసెంబ్లీలో మాట్లాడుతున్నాను అంటే అది అంబేద్కర్ స్ఫూర్తి
- అంబేద్కర్ వర్ధంతిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్06:** దేశానికి దశా దిశా చూయించిన గొప్ప నాయకుడు, భూమి ఆకాశమున్నన్ని రోజులు ఆయన పేరు చిరస్మరణీయంగా ఉంటుందని, డాక్టర్ అంబేద్కర్ పటిష్టమైన రాజ్యాంగాన్ని అందిస్తే, గెలిచిన కొందరు నాయకులు దానికి తూట్లు పొడుస్తున్నారని, రాబోయే కాలంలో బడుగు బలహీన వర్గాల రాజ్యమంటూ, ఒక చిన్న సాధారణ కుటుంబంలో పుట్టిన నేను ఈ రోజు అసెంబ్లీలో మాట్లాడుతున్నానంటే అది అంబేద్కర్ స్ఫూర్తి అని , అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యవస్థ నడుస్తుందని, అతి త్వరలోనే అటు దేశంలో ఇటు రాష్ట్రంలోనూ సబ్బండ వర్గాల ఎదుగుదల జరిగి బలహీన వర్గాల రాజ్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కానుగ మొక్క నాటిన, సొంటి రెడ్డి




**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నవత ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెక్కొండ పట్టణం అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఈదునూరి యాకూబ్ తో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ప్రజలకు పశుపక్షజాతులకు గాలి,నీడ,అవసర నిమిత్తం కానుగ మొక్క నాటడం జరిగింది.ఈ నాటిన మొక్క చెట్టు అయ్యేంతవరకు నీళ్లు పోసి పెంచే బాధ్యత నాదే అన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ,అడ్వకేట్ బండి శివకుమార్, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్,కొంగర సూర్యారావు,ఎండి అఫ్జల్, ఎస్.కె షఫీక్ పాష, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశనీకి ధారీ చూపిన గొప్ప మేధావి డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాలలతో నివాళులు



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్06:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం భారత దేశంలో పాలన వ్యవస్థ సరైన పద్ధతిలో నడవాల ంటే పునాదుల లాంటి అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అనుసరించాల్సిందేనని,బడుగు బలహీన వర్గాలకు సమానమైన హక్కులు సమకూర్చి, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, వారి అడుగుజాడల్లో నడిచి, వారి ఆశయాలు నెరవేరుస్తామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వల్ల అన్ని సామాజిక వర్గాలకు కావలసిన హక్కులు విలువలు దక్కుతున్నాయి, తన కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా ఈ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని దేశంలో ఉన్న ప్రతి పౌరుడు ఆదర్శంగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సమతా సైనిక్ దళ్ నాయకులు మల్లేష్, రామస్వామి, రామచందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లె పల్లి శ్రీను, ఎస్ ఎఫ్ ఐ చేవెళ్ల డి విజన్ అధ్యక్షులు అరుణ్, గణేష్, రాఘవేందర్, సత్తయ్య, తదితరులు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

# సంతూలాల్ పోడ్ గ్రామంలో ఘనంగా నగర సంకీర్తన మహా పాడిపూజా




**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్6:** బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామం లో జరిగిన మహా పడిపూజ గుగులోత్,శివ(కన్నె స్వామి) ఈ కార్యక్రమంలోని సాయి గురు స్వామి ఆధ్వర్యంలో నగర సంకీర్తన మహా పడిపూజ గ్రామంలో ఘనంగా జరిగింది.గ్రామం ఉన్న పిల్లలు పెద్దలు ప్రతి కుటుంబం ఆయుష్ ఆరోగ్యంతో సిరిసంపదలతో తులతూగాలని స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటు ఈ కార్యక్రమంలోని శివ,హరి, చంటి,రవి,షేవియ, నరేష్,సురేష్,కళ్యాణ్,బాలు,శ్రీధర్, రవి,రమేష్,గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్యపల్లి ఎస్సీ కాలనీలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని వీరయ్య పల్లి లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం అంబేద్కర్ యువజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... డిసెంబర్ 6న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కావట్టి రవీందర్, మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మల్హాలరావ్, చెల్పూర్ గ్రామ కార్యదర్శి హరిశ్చంద్ర రెడ్డి, వీరయ్యపల్లి అంబేద్కర్ యూత్ కమిటీ అధ్యక్షులు పొనగంటి కరుణాకర్, ఉపాధ్యక్షులు పెరుక సారంగపాని, కోశాధికారి అక్కల రాము, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి గణేష్, సహచార కార్యదర్శి పెరుక రాజుకుమార్, గౌరవ అధ్యక్షులు పొనగంటి ధర్మేందర్, పెరుక కుమారస్వామి, దారకొండ శంకర్, మొగులోజు రవి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (NGO) వరంగల్ జిల్లా మహిళా కార్యదర్శిగా బండి విజయ

**- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ వరంగల్ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్**



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 6:** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (NGO)జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన బండి విజయ ని వరంగల్ జిల్లా మహిళా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు తెలిపారు.


# నూతన దంపతులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ శాసనసభ్యులు



**తొలి అక్షరం/నర్సింహులపేట. డిసెంబర్ 6:** మండలంలోని వంతడుపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త అల్వాల మల్లయ్య రాములమ్మ కుమారుడు వరుడుమధు వధువు పావని పరిణయానికి డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్.యెల్లు మధుసూదన్ రెడ్డి,బాలు నాయక్,సర్వర్,వీరన్న, మహేష్, వెంకటేష్లు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని పత్తిపాక గ్రామానికి చెందిన సందెనబోయిన లలిత– కొమ్మాలు, దంపతుల కుమారుడు మరియు నెక్కొండ వార్డు మెంబర్ల ఫోరం మాజీ రాష్ట్ర కార్యదర్శి తోట సాంబయ్య , మేనల్లుడు సాయి కుమార్ – హారిక రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసి, దంపతులిద్దరుని ఆశీర్వదించిన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చల్లా కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు గరికపాటి కృష్ణారావు, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, సొసైటీ డైరెక్టర్, లావుడ్య యాకూబ్, గరికపాటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గై శోభన్, కొయ్యడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీగా పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఎన్నిక



**తొలి అక్షరం/ కేసముద్రం డిసెంబర్ 06:** కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ గా పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా చరణ్ గౌడ్ మాట్లాడుతూ 14 ఆగష్టు 2024 నుండి 14 సెప్టెంబర్ 2024 వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో నా విజయం కంటే కూడా యువజన కాంగ్రెస్ సభ్యత్వాలు గతంలో కంటే కూడా ప్రస్తుత ఎన్నికల్లో రెట్టింపు చేసే విధంగా కృషిచేశానని తెలిపారు.. అలాగే ఈ యొక్క గౌరవ ప్రధమైన రాష్ట్ర IYC సెక్రటరీ పదవి తనకి మరింత భాధ్యతని పెంచిందని, భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతి యువకులకి ఎలాంటి సమస్యలు ఉన్న వారికి పెద్ద అన్న లాగ అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, అలాగే భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. తన ఎన్నికకి సహకరించిన గౌరవ శాసనమండలి సభ్యుడు బల్మూరి వెంకట్ కి, స్థానిక లోకసభ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి, స్థానిక శాసనసభ్యులు మురళి నాయక్ కి ధన్యవాదములు తెలియచేశారు.తన ఎన్నికకి సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్తకి, NSUI నాయకులకి, తదితర నాయకులకి పేరు పేరున ధన్యవాదములు తెలియజేసినారు,వారికి ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని తెలియచేశారు.

# అంబేద్కర్ అందరి వాడు: మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు..





**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 6:** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అని మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నాపురపు యాకయ్య,దాసరి ప్రకాష్.బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.**అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకం: జి జే సీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ బంటు కవి రాజు..**అణగారిన వర్గాల సామాజిక,ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడని,కొనియాడారు. 68 వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ మర్నాకట్ల అనిల్ కుమార్, ఆధ్యాపకులు నాగేశ్వర్ రావు,శ్రీనివాస్,సుధాకర్,యాకన్న,ప్రదీప్,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు నరేష్ చరణ్ విక్రమ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.**శ్రీరామగిరిలో ....** మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ 68 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ఆదూరి కళాధర్ రాజు, సామాజిక కార్యకర్త మాదరి ప్రశాంత్ మాట్లాడుతూ,అంబేద్కర్ లండన్ లో జరిగిన రెండవ రౌండ్ టేబుల్ సమావేశం లో దేశం లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు అందరికి ఓటు హక్కుని తీసుకోచ్చాడన్నారు. అంబేద్కర్ చిన్న రాష్ట్రాలను ఏర్పడడం కోసం భారత రాజ్యాంగంలో ఆర్టికల్3 పొందుపరచడం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులను, ఆశయాల కోసం ప్రతి క్షణం ఆయన అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు గ్రామ అధ్యక్షులు పగిడిపెల్లి రాములు,గొల్లపెల్లి యాదగిరి గౌడ్ , సంద శ్రీనివాస్, బొమ్మిడి వెంకట్ రెడ్డి,బెల్లి నర్సయ్య యాదవ్ ,గాజుల సంజీవ, గాజుల ప్రశాంత్, ఎడ్ల సుభాష్,ఉప్పలయ్య,గండి శ్రీను, కొమ్ము శ్రీను,మద్దెల వీరయ్య,పోరండ్ల గణేష్, గొల్లపల్లి వెంకన్న, గుగులోత్ రవి,జంజిరాల రమేష్,కారం రమేష్,సంద కృష్ణ,గణేష్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కూలిపనులను అడ్డుకోవడం మానవత్వం కాదు

- రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి
- అర్హత లేని వారికి పని కల్పించాలని కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేస్తున్న సీఐటీయూ అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలి.
- విలేకరుల సమావేశంలో ఎఫ్.సి.ఐ గోదాం హమాలీల ఆవేదన




**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 6:** ఖమ్మం నగరంలోని ఎఫ్.సి.ఐ గోదాంలో గత 15 సంవత్సరాలుగా హమాలీ కూలీలుగా పనిచేస్తున్నామని, మాకు పని దొరకకుండా సి.ఐ.టి.యు నాయకులు అడ్డుకుంటున్నారని ఇది మానవత్వం కాదని, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి, హమాలీల మధ్య గొడవలు సృష్టించి అన్యాయం చేస్తున్నారని ఎఫ్.సి.ఐ గోదాం హమాలీలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మంలోని ఎఫ్.సి.ఐ లో కాంట్రాక్టు, కూలీలుగా గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ లో అనుబంధంగా ఉంటున్నామన్నారు. సదరు కాంట్రాక్టర్ అందరితో పాటు మాకు కూడా పనులు కల్పిస్తున్నాడని అక్కసుతో అతనిపై కక్ష కట్టి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ అర్హతలేని 30మందిని పనిలోకి తీసుకోవాలని అతనిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా పనిచేస్తున్న మాకు దిగుమతులు జరగకుండా ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు ల మధ్య గొడవలు సృష్టిస్తూ లారీలను వేరే గోదానికి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి ఆటంకం కలిగించే విధంగా నిత్యం టెంటు వేసి ధర్నాలు చేసి కాంట్రాక్టర్ ను పనిచేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఎక్కడా లేని రేట్లు ఒప్పుకోమని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ విషయంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగి తీర్మానం చేసుకున్నప్పటికీ దానికి కట్టుబడి ఉండకుండా బయటికు వచ్చి కాంట్రాక్టర్, హమాలీలు, కూలీల మధ్య విభేదాలు సృష్టించి మాకు అన్యాయం చేస్తున్న యర్రా శ్రీకాంత్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ఎల్ది సురేష్, రంజిత్, వీరబాబు, వీరేష్, ఏడుకొండలు, మురళీకృష్ణ, కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉపాధ్యక్షుడు అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి





**తొలి అక్షరం/కేసముద్రం, డిసెంబర్ 06:** కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దల యాక స్వామి ఆధ్వర్యంలో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులు కేసముద్రం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మురళీధర్ రాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, మండల ఉపాధ్యక్షుడు కల్లెం శ్రీను, టౌన్ ప్రెసిడెంట్ రావుల మురళి, మండల టౌన్ అధ్యక్షులు జలంపల్లి శ్రీను, మండల అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు, ఉపాధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, కోశాధికారి మిట్ట కడుపులో యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు సోమారపు మదర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపాక శంకర్, మండల అధ్యక్షులు కెవిపిఎస్ మండల అధ్యక్షుడు సోమారపు ఎల్లయ్య, అంబేద్కర్ సీనియర్ నాయకులు బెజ్జం వెంకటేష్, కేయూజేఎస్ నాయకులు మంద విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ: లక్ష్మీ నరసయ్య




**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. .సూరిపల్లి గ్రామానికి చెందిన పల్లబోతుల లక్ష్మీ నరసయ్య (లచ్చయ్య సేటు) తల్లిదండ్రుల మరియు అన్నా వదినల జ్ఞాపకార్ధంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దుప్పట్లే కాకుండా ప్రతి గ్రామంలో చనిపోయిన వారికి కావలసినటువంటి బుక్క గుణాలు, తెల్ల క్లాత్ కూడా గతంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెక్కొండ ఎస్సై మహేందర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా నెక్కొండ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క సేవ కార్యక్రమంలో వృద్ధులకు దుప్పట్లు బహుకరించిన లక్ష్మీ నరసయ్య ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి ,గై సంపత్ కుమార్, సూరిపల్లి మాజీ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్ రాజ్,వద్ది నరేందర్,వాసుదేవరెడ్డి, చిన్న కోర్పోల్ గ్రామ పంచాయతీ కరోబార్ పిట్టల రాజ్ కుమార్ ,సిబ్బంది బొక్కల సంపత్, ఎలుక వంశీ, గ్రామస్తులు గంగపురి చంద్రమౌళి గౌడ్, కొయ్యడ ఐలయ్య, చింతల వేణుగోపాల్, బత్తిని ఎల్లయ్య, ఆత్మకూరు ఎర్ర సారయ్య లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

- కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్



**తొలి అక్షరం/నరసింహుల పేట.డిసెంబర్ 06:** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనీ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ అన్నారు. తొలి అక్షరంతో ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిజెపి బిఆర్ఎస్ లు విమర్శలు చేస్తున్నాయన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతాంగం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభించి నిధులు కేటాయించి 80శాతం నిర్మాణం చేయించారని బిఆర్ఎస్ ప్రభుత్వం మిగిలిన 20 శాతం పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. శిలా ఫలకాల కోసమా అని అనడం విడ్డూరమని అన్నారు. సిఎంఎక్వేషన్ లైనింగ్ వర్క్ 10ఏండ్లు బిఆర్ ఎస్ అధికారంలో ఉండి ఎందుకు చేయలేదని ఆయనఅన్నారు.

# రాజ్యాంగం రక్షణతోనే అంబెడ్కర్‌కు ఘన నివాళి..

- బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్..

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 6:** రాజ్యంగ రక్షణతోనే అంబెడ్కర్ కు ఘనమైన నివాళిఅని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు.శుక్రవారం బిఎస్పీ జిల్లా యూనిట్ ఆద్వర్య%శీ%లో పరమ పూజ్య, భారత రత్న డాక్టర్ అంబెడ్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించగా తొలుత ముందుగా కోర్టు ముందున్న డాక్టర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనతరం జరిగిన కార్యక్రమంలో దార్ల శివరాజ్ మాట్లాడుతూ భారత దేశంలో మనుధర్మ శాస్త్రం, భారత రాజ్యాంగ%శీ% అన్నట్లుగ పోరాటాలు జరుగుతున్నవి అని ఆయన అన్నారు. కొందరు మతాన్ని అడ్డు పెట్టుకొని రాజ్యంగ%శీ% ను చట్ట బద్దంగా రద్దు చేసి అనాగారిక సమాజాన్ని పునర్నిర్మాణం చేయడానికి రాజ్యాంగమునే వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు..రాజ్యాంగం అమలుకు ముందు బీసీ ఎస్టీ ఎస్సీ మత మైనారిటీలు, అన్ని కులాల్లోని మహిళలకు చదువు, ఓటు, ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయాల్లో ఇలా అనేక విషయాల్లో ఎలాంటి హక్కులు, అవకాశాలు, అధికారాలు , ఆత్మ గౌరవం ఏవి లేవన్నారు.తన సర్వం త్యాగం చేసి రాజ్యాంగము ద్వారా అనేక హక్కులు కల్పించిన డాక్టర్ అంబేద్కర్ పోరాటం ను బ్రతికించడానికి మనం నిత్యం రాజ్యాంగము డాక్టర్ అంబెడ్కర్ గురించి నిరంతర%శీ% ప్రజలకూ తెలిపి రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలనీ అప్పుడే డాక్టర్ అంబెడ్కర్ కి నిజమైన నివాళి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లాఇంచార్జీ లు ఎల్ విజయకాంత్,దార ప్రసాద్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న,ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, కోశాధికారితప్పేట్లా చాణక్య, ఈసి మెంబర్ ఐతం ఉపేందర్,మహబూబాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ గుగులోత్ నరేష్ నాయక్,గులగట్టు హేమంత్ ,బొడ్డుపెల్లి వీరాస్వామి, మడత శ్రీనివాస్,దార్ల రమేష్ , దార్ల శ్రీ కుమార్, గుంతేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కార్తికేయ ఈవెంట్స్‌ని ప్రారంభించిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామానికి చెందిన వేమునూరు మహేష్ నెక్కొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి కార్తికేయ ఈవెంట్స్. (శుభకార్యాలకు వివిధ కార్యక్రమాలకు సంబంధించిన వస్తు సామాగ్రి సౌండ్ సిస్టం డెకరేషన్) ని ప్రారంభించిన, నర్సంపేట టి పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 317పై హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో మహా ధర్నా విరసన జాక్



**తొలిఅక్షరం/ నెక్కొండ, డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జీవో 317 పై ఉద్యోగ ఉపాధ్యాయ రాష్ట్ర జేఏసీ (జాక్ ) పిలుపు మేరకు ఈ జీవో ద్వారా స్థానికత కోల్పోవుటకు కారణమైన, అశాస్త్రీయంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 317 విడుదలై నేటికీ మూడు సంవత్సరాలు అయినందున వరంగల్ జిల్లా నెక్కొండ మండల ఎం పి డి ఓ కార్యాలయంలో బాధిత కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శి సంఘ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలుపడం జరిగింది .ఇందుకు మద్దతుగా ఎం పి డి ఓ నెక్కొండ మండల కార్యాలయ సిబ్బంది,ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది, కూడా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగింది. ఇందులో భాగంగా ఈనెల 8న, ఛలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో చేపట్టే మహా ధర్నా నిరసన కార్యక్రమం పోస్టర్ను జీవో త్రీవన్ సెవెన్, జెసి (జాక్ ) పిలుపుమేరకు విడుదల చేయడం జరిగింది.

# శివాలయం పున నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్6:** హాసన్పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో అనంతపద్మనాభ స్వామి,రాజరాజేశ్వర స్వామి దేవాలయాల పున నిర్మాణం కోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,మాజీ జడ్పీ చైర్మన్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి శంకుస్థాపన చేశారు.అనంతరం పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అయ్యగారు వేద మంత్రాలతో ఎమ్మెల్యే ని కోఆర్డినేటర్ ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ శ్రీ నిమ్మానీ శేఖర్ రావు,ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ శ్రీ తంగెళ్ళపల్లి తిరుపతి,గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్, బండ చంటి,రామంచ దయాకర్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, వట్టే బుచ్చి రెడ్డి,రామంచ ఐలయ్య తో పాటు హాసన్పర్తి మండల,గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

